విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 08, మే 2023

నూతన బస్ షెల్టర్ ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదురుగా 7లక్షల వ్యయంతో నిర్మించిన బస్ షెల్టర్‌ను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమున్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషలు పాల్గొన్నారు. మాజీమంత్రి శిల్పా మోహన్ రెడ్డి గత 27 సంవత్సరాల క్రితం నంద్యాల పట్టణంలో శిల్పా సేవా సమితిని స్థాపించి నంద్యాల నియోజకవర్గ ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. మాజీ మంత్రి శిల్పమోహన్ రెడ్డి తనయుడు నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డిలు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రయాణికుల సౌకర్యార్థం నూతన బస్ షెల్టర్ ను స్వంత నిధులతో 7లక్షల వ్యయంతో నిర్మించడం జరిగింది. శిల్ప సేవా సమితి ద్వార నంద్యాల నియోజకవర్గంలో శిల్పాసహకార్, శిల్ప మహిళా బ్యాంక్, శిల్ప స్కిల్ ట్రెనింగ్ సెంటర్స్, శిల్పా మినరల్ వాటర్, అలాగే అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే శిల్పా రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెడ్ చైర్మన్ పీ పీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకతల డైరెక్టర్ సునీత అమృతరాజ్, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : స్థానిక మోడల్ స్కూల్‌లో 2023 -24 విద్యా సంవత్సరం ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నూర్జహాన్ తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు 31-8-2013 మధ్యన జన్మించి ఉండాలన్నారు. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన పాఠశాలలో 2021-22, 22-23 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి పూర్తి చేసి ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రవేశ రుసుము రూ. 75లు, ఓసి, బిసి విద్యార్థులు రూ.150లు చెల్లించి ఆన్లైన్లో ఈనెల 25వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. లాటరీ ద్వారా కాకుండా ప్రవేశ పరీక్ష నిర్వహించి రిజర్వేషన్ ప్రకారంవిద్యార్థులనుపాఠశాలలో చేర్చుకోవడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారికి స్థానిక మోడల్ స్కూల్లో జూన్ 11వ తేదీన ఉదయం 10 గంటల నుండి12 వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

నాటుసారా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం

విశాలాంధ్ర - మహానంది : మహానంది మండలంలో పోలీసులు నాటుసారా స్థావరాలపై ఆదివారం దాడులు నిర్వహించారు. 400 లీటర్ల బెల్లం ఊట,ధ్వంసం చేశారు. 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్,సిబ్బంది దాడులు నిర్వహించారు. మహానంది గ్రామ శివారులో నాటుసారా తయారీ, క్రయవిక్రయాలు జరుగుతున్నట్లు ముందస్తు సమాచారంతో ఆదివారం దాడులు నిర్వహించారు. నల్ల బోతుల సుధాకర్,నల్లబోతుల ప్రతాప్ అనే వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఈ దాడులలో 400 లీటర్ల బెల్లం పులుపును, వంట సామాగ్రిని డ్రమ్ములను ధ్వంసం చేశారు. నాటు సారా తయారీ క్రయవిక్రయాలు చట్ట వ్యతిరేకమని, అటువంటి చర్యలకు ఎవరు పాల్పడితే ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుందని చెప్పారు. ఇకపై నాటుసారా తయారీ, క్రయ విక్రయాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాండ్ర

విశాలాంధ్ర- నందికొట్కూర్ : నందికొట్కూరు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో కీర్తిశేషులు బాల మద్దిలేటి, ప్రమీల ఏకైక కుమార్తె వివాహానికి ఆదివారం నంద్యాల జిల్లా టిడిపి పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈయనకు ముందుగా గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ వివాహ వేడుకలలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జై సూర్య, పగిడాల మండలం కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వేసవి సంగీత శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - నంద్యాల : భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరం చిన్నారుల్లోపెంపొందించేందుకు గాను శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో వేసవి ఉచిత సంగీత శిక్షణ తరగతులను శిల్పా మహిళా సహకార బ్యాంక్ చైర్‌పర్సన్ నాగిని రవి సింగారెడ్డి ప్రారంభించారు. సంగీత శిక్షణలో 18సంవత్సరాల అనుభవం కలిగిన సంగీత గురువు కళ్యాణిచే శిక్షణ అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని నాగిని రవి సింగారెడ్డి కోరారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ నేటి తరంలో చిన్నారులకు భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు, సంగీతం పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు తమ వంతుగా ఈ వేసవి కాలంలో శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. సంగీతంలో అపార అనుభవం కలిగిన కళ్యాణి సంగీత గురువులు చిన్నారులకు శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు. సంగీతం నేర్చుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలిపారు. ఈ అవకాశాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, సభ్యులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వైసీపీ నాయకుడు మృతి

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని హాజీనగర్ 13వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పి. రమేష్ తండ్రి మద్దిలేటి ఆదివారం గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి తన మిత్ర బృందంతో మృతి చెందిన వైసిపి నాయకుడు నివాసానికి వెళ్లి మద్దిలేటి మృతదేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాల వైఎస్ఆర్సిపి తోడుగా ఉంటుందని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన తెలియజేశారు. ఈయనతోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై దశలవారీ ఆందోళనలు చేస్తాం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ఆటోనగర్ కార్మికుల సమస్యలపై దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి. సుంకయ్య తెలిపారు. నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన ఆటోనగర్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి. సుంకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కె. ప్రసాద్, పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య మాట్లాడుతూ గత 20 సంవత్సరముల నుండి అక్కడి మెకానిక్ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవ డం జరుగుతుందని, ఆటోనగర్లో మౌలిక వసతులు లేనప్పుడు బురదలో పాములతో, తేళ్లతో సహజీవనం చేస్తూ అక్కడి కార్మికులు అనేక ఇబ్బందులకు గురైయారని, ఆటోనగర్ యాజమాన్యం కార్మికులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణ శివారు ప్రాంతంలో వారికి స్థలాలు లేవని, డబ్బులు కడితేనే ఇస్తామని ఇష్టాను రాజ్యాంగ కమిటీ వారు వ్యవహరిస్తున్నారని కార్మికులకు న్యాయం జరిగేంతవరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలకు పిలుపునివ్వడం జరుగుతుందన్నారు. ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు అబ్బాస్, సిపిఐ నాయకులు హుస్సేన్ సా, ఆటోనగర్ కార్మికులు పాల్గొన్నారు.

సేవలోనే నిజమైన ఆత్మ సంతృప్తి

విశాలాంధ్ర-డోన్ : సేవలోనే నిజమైన ఆత్మ సంతృప్తి ఉంటుందని, ఇతరులకు సేవ చేయడం అనేది గొప్ప కర్మ అని డోన్ పట్టణానికి చెందిన ఆర్య వైశ్యులు బచ్చు శ్రీనివాసులు, శేగు కృష్ణమూర్తి లు పేర్కొన్నారు. స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం బచ్చు శ్రీనివాసులు ధర్మపత్ని బచ్చు వసంత లక్ష్మి జ్ఞాపకార్థం డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో, లెప్రసి కాలనిలో అన్నదానం చేసి ఆసుపత్రి ప్రజల, లెప్రసి కాలనీ ప్రజల ఆకలి తీర్చారు. అనంతరం ప్యాపిలి మండలం ఏనుగుమర్రి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బత్తిని తిమ్మగురుడు, బత్తిని రాధిక దంపతుల కుమార్తె బత్తిని ధాత్రిక రెండవ పుట్టినరోజు సందర్భంగా హెరాసన్నా వృద్ధాశ్రమంలో, కాశిరెడ్డి నాయన వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు భోజనాలు, పళ్ళు, జ్యూసులు, బ్రెడ్ పాకెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వృద్ధులు, నిర్వాహకులు ధాత్రికకు శుభాశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు సీసంగుంతల మధు, బ్రహ్మానందరెడ్డి, అంజి యాదవ్, యోగ, మౌలాలి, ఆలా రాజా హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పాపం... ఖాకీ...!

- నాయకుల మధ్య నలిగిపోతున్న వైనం
- రాజకీయ పార్టీ ఏదైనా ఖాకీలే టార్గెట్
- విధి నిర్వహణలో ఉక్కిరిబిక్కిరి
- నంద్యాల జిల్లాలో ప్రస్తుత ఖాకీల పరిస్థితి ఇది

విశాలాంధ్ర - మిడుతూరు : కరవమంటే కప్ప కోపం.. విడవమంటే పాము కోపం అన్న చందనంగా తయారైంది నంద్యాల జిల్లాలో ఖాకీల పరిస్థితి. గంత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలు రాజకీయ నాయకుల సమరం కంటే ఖాకీలు.. రాజకీయ నాయకుల మధ్య వైరం రోజురోజుకు పెరిగిపోతుంది. ఒకవైపు ప్రభుత్వం విడుదల చేస్తున్న జీవోలు మరోవైపు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఖాకీలు తీసుకునే చర్యలు అధికార ప్రతిపక్ష పార్టీలకు అంతు పట్టడం లేదు. అధికార ,ప్రతిపక్ష పార్టీకి చెందిన కొందరు రాజకీయ నాయకులు బహిరంగంగానే ఖాకీలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏమి చేయాలో తెలియని అయోమయ పరిస్థితులలో ఖాకీలు ఉన్నారు.ఒకవైపు ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాలు మరోవైపు విధి నిర్వహణలో ఎదురవుతున్న అవంతరాల మధ్య ఖాకీలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే క్రమంలో ప్రజలతో కలిసి ప్రతిపక్ష నేతలు చేపట్టే పోరాటంలో ఖాకీలు నిర్వహిస్తున్న విధులు నేతలు ఆగ్రహాన్ని చవిచూస్తున్నాయి. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో ఖాకీల విధులు పాపం ఖాకీలు అన్నట్లుగా మారింది. అధికార పార్టీ ఏదైనా ప్రతిపక్ష నాయకులకు ఖాకీలే టార్గెట్ గా కనబడుతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు అమలు ప్రతిపక్ష నేతల అభ్యంతరాల మధ్య ఖాకీలు నలిగిపోతున్నారు. అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారంటూ ప్రతిపక్ష నాయకులు ఖాకీలపై ఆగ్రహం వ్యక్తం చేయడం పరిపాటిగా మారింది. కేవలం శాంతిభద్రతలు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసమే ఖాకీలు లా అండ్ ఆర్డర్ మీద దృష్టి పెట్టడంతో అధికార పార్టీకి ఖాకీలు కొమ్ము కాస్తున్నట్లు ప్రతిపక్ష నేతలు చేస్తున్న ఆరోపణలు ఖాకీలకు సర్వసాధారణంగా మారింది. గత కొన్ని రోజుల క్రితం జగనన్న నువ్వే మా భవిష్యత్ కార్యక్రమం లో ఓ నాయకునికి ఎస్సై మధ్య వాగ్వాదం జరిగింది. ఆ నాయకుడు ఏకవచనంతో సంభోదించకుండా ఎస్ఐపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. అంతేగాక ఆ ఎస్ఐ అవినీతి ఆరోపణలపై త్వరలో పత్రికా సమావేశం ఏర్పాటు చేస్తానని ఆరాజకీయ నాయకుడు తన సహచరులకు చెప్పడం గమనార్హం. అంతేగాక రోడ్డు వైపు మద్యం తాగుతున్న వారిని ఓఎస్ఐ మందలించగా ఆ తాగుబోతులు ఎస్ఐపై తిరగబడి దాడి చేసి చితకబాదిన సంఘటన లేకపోలేదు. ఓ మండల కేంద్రంలో కొత్త పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరుగుతుండగా,ప్రోటోకాల్ విషయంలో ఓ నాయకుడు అభ్యంతరం వ్యక్తం చేయగా ఆ నాయకుడిని స్టేషన్‌కి పిలిపించి మందలించి పంపే క్రమంలో మార్గమధ్యంలో అతనిపై దాడి జరిగింది. ఆ దాడికి ఎస్ఐ కారణమంటూ ఓ రాజకీయ నాయకుడు ఎస్ఐపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నీ అంతు చూస్తానంటూ బెదిరించిన సంఘటనలు కోకోలుగా ఉన్నాయి. గతంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శ్రీశైలం పుణ్యక్షేత్రం పర్యటన కు వచ్చిన సందర్భంగా భద్రతా విధులు నిర్వహించేందుకు వచ్చినా ఓ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గన్ మిస్ ఫైర్ కావడంతో పోలీసు ఉన్నతాధికారులు అతని సస్పెండ్ చేయడం జరిగింది. ఈ సంఘటనలో పోలీసు ఉన్నతాధికారుల వల్లే ఆ ఎస్ఐని బలి చేశారంటూ అప్పట్లో పెద్ద ఎత్తున జోరుగా ప్రచారం జరిగింది. పాములపాడు మండల కేంద్రంలో అక్రమ రేషన్ బియ్యం తరలిస్తుండగా పోలీసులు పట్టుకోవడంతో అప్పట్లో ఏఎస్ఐ కేసు నమోదు చేయడంతో అక్రమ రవాణాదారులు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఏఎస్ఐ కేసు నమోదు చేయడాని తప్పుబట్టి రాష్ట్ర డిజిపినీ కోర్టుకు హాజరు కావాల్సిందిగా ఆదేశించింది. దీంతో ఉన్నతాధికారులు ఎస్సై సస్పెండ్ చేశారు. ప్రోటోకాల్ నిర్వహణ క్రమంలో ఖాకీలకు రాజకీయ నాయకులకు మధ్య ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం సర్వ సాధారణంగా మారుతోంది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన నలిగిపోయేది ఖాకీలే అన్నట్లుగా కనబడుతోంది నాయకుల తీరు.

తైక్వాండో వేసవి శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గల ఇండోర్ స్టేడియంలో ఆదివారం తైక్వాండో మాస్టర్ షబ్బీర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తైక్వాండో వేసవి శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ స్వీయ రక్షణకు తైక్వాండో లాంటి శిక్షణా కార్యక్రమాలు అవసరమని, శిక్షణ ద్వారా దృఢమైన ఆత్మవిశ్వాసం పొందుతారని తెలియజేశారు. జాతీయస్థాయిలో పతకాలు వచ్చేలా శిక్షణ కార్యక్రమాలనునిర్వహించాలని నిర్వాహకులకు తెలిపారు. క్రీడాకారులకు పుట్టినిల్లుగా ప్రత్యేకంగా ఆత్మకూరు కేంద్రంగా ఉందని, ఎంతోమంది క్రీడాకారులు వివిధ క్రీడలలో రాణించి ఉన్నతమైన స్థానాలలో స్థిరపడ్డారని తెలిపారు. క్రీడలకు మా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలియజేస్తూ, గతంలో తమ సొంత నిధులు వెచ్చించి రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు ఆత్మకూరు పట్టణంలోనే ఎంతో ఘనంగా నిర్వహించామని గుర్తు చేశారు.జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సీఈఓ పివి రమణ, స్పోర్ట్స్ అథారిటీ డి ఎస్ డి ఓ ఎం ఎస్ వి రాజు, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీర్, మున్సిపల్ చైర్ పర్సన్ కుమారి డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కౌన్సిలర్లు విజయ్ చౌదరి, సుల్తాన్, రహిమాన్,మగ్బుల్, కలిముల్లా, కో ఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్,మాజీ కౌన్సిలర్లు లాలు, స్వామి, మారుబోతుల విజయకుమార్,నాయకులు పువ్వాడి భాస్కర్, వరాల మాలిక్, ఆమద్ రసూల్, ఉమర్ అలీ రషీద్, పైల్వాన్, గౌండ రఫీక్, మీర్ మాబు, హబీబ్, నాగరాజు, తెలుగు శ్రీను, దామోదర్ రమేష్ శెట్టి, ఖుద్దుస్, చిట్యాల వెంకటేశ్వర్ రెడ్డి, తిమ్మయ్య, క్రీడోపాధ్యాయులు, కోచ్ ఏఎండి రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

చెస్ సంఘం నూతన చైర్మన్ ఎన్నిక

విశాలాంధ్ర - నంద్యాల : అఖిలభారత చెస్ ఫెడరేషన్ లో భాగంగా ఉన్న ఆంధ్ర చెస్ అసోసియేషన్ నంద్యాల జిల్లా చెస్ సంఘంకు ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కెవివి శర్మ, ఎస్. భీమారావు అనుబంధ జిల్లా సంఘంగా గుర్తింపు పత్రాలు జారీ చేశారు. నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ చైర్మన్ గా డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, అధ్యక్షులుగా డాక్టర్ జి.రవికృష్ణ, కార్యదర్శిగా జి. రామసుబ్బారెడ్డి, కోశాధికారిగా నాగ శ్రీనిష్, ఎస్.సుధాకర్, షేక్షావలి రెడ్డి, పాట్రన్ లుగా నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఏర్పడింది. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆంధ్ర చెస్ అసోసియేషన్ లో భాగంగా పనిచేస్తుందని, చదరంగం క్రీడ జిల్లాలో అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. జూన్ 8వ తేదీ నుండి నాలుగు రోజులపాటు రాష్ట్రస్థాయి 19 సంవత్సరాల లోపు చెస్ టోర్నమెంట్ రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల ఆవరణలో నిర్వహించనున్నామని తెలిపారు.

మహిళలకు సమాన హక్కులు కల్పించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూలర్/ టౌన్ : సమాజంలో పురుషులతో సమానంగా మహిళలకు సమాన హక్కులు ఇవ్వడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు స్వాతీలు అన్నారు. ఆదివారం వెంగల్ రెడ్డి నగర్, అర్బన్ కాలనీ ఏరియాలో మహిళా సమాఖ్య సభ్యత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.450 నుంచి రూ.1200 కు గ్యాస్ ధర పెంచడం జరిగిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అందించడంలో బిజెపి ప్రధానంగా ఉందన్నారు. ఇటీవలే మహిళా ఆటగాళ్లపై బిజెపి ఎంపీ చేసిన దాడులను వ్యతిరేకిస్తూ జంతర్మంతర్ వద్ద నిరసన తెలియజేస్తున్న ఆటగాలను పోలీసులతో దాడి చేయించడం ఆమానుసం అన్నారు. బిజెపికి మద్దతు ప్రకటిస్తున్నటు వంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఎలాంటి రక్షణ లేకుండా పరిపాలన కొనసాగిస్తున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షురాలు ప్రశాంతకుమారి, నాగమణి, రాములమ్మ, రజియా, ఇందిరమ్మ, శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల తీరు పై రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర - వెలుగోడు : తగిన వివరాలు లేకుండా, ఏ కులన్నాయినా, ఏ వర్గాన్నైనా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు ఎలా రచిస్తారని, కుల జనగణన తప్పనిసరి అని జాతీయ బి.సి.సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్, మాజీ పిపి,లాయర్ రవి కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నాగశేషులు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఖలీలుల్లా ఖాన్ అన్నారు. స్థానిక లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో ఆదివారం సాయంత్రం కుల జనగణన ప్రాధాన్యత - ప్రభుత్వాల తీరు పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వేల్పనూరు గ్రామ కార్యదర్శి సుంకన్న, బిసి.నాయకులు గోగుల రాము, నాగేశ్వరరావు యాదవ్, ఎల్లయ్య, చెన్నారాయుడు, బోయమౌలాలి, వైసీపీ నాయకులు తెలుగు రామచంద్రుడు, తెలుగు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణా శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలితకళల, క్రీడల వేసవి శిక్షణ శిబిరాన్ని స్థానిక కేఎస్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళారాధన ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐ.ఎమ్.ఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, శిక్షణ శిబిరంలో శిక్షణ ఇస్తున్న కోచ్‌లు పాల్గొన్నారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి మే 30 వ తేదీ వరకు "కళా సాధన- 2023" వేసవి శిబిరం నిర్వహించడం జరుగుతున్నదని, ఈరోజు లాంఛనంగా ప్రారంభించామన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ పిల్లలకు కళలు, క్రీడల ద్వారా మానసిక,వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఈ శిక్షణ శిబిరంలో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం, వాద్యసంగీతంలో గిటార్, కీబోర్డ్, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం, చక్కటి చేతివ్రాత, హస్తకళలు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు, చదరంగం,కబడ్డీ,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి శిక్షణ అంశాలలో 25 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే 31న టౌన్ హాల్ లో జరిగే ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో యువజన విభాగం అధ్యక్షుడు, శిక్షణ శిబిరం సమన్వయకర్త రంగనాథ్, కోచ్ లు కళ్యాణి, లలితా సరస్వతి, సుహాసిని, రజాక్, వెంకటేష్ బాబు, శివకుమార్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర, రామ సుబ్బయ్య,పుల్లయ్య, రాజేంద్ర,రత్నాకర్, గణేష్, సతీష్,మధు, సీతారాం,రాజా,ఆది, రాజ్ కుమార్, తరుణ్, సత్యనారాయణ, మజీద్, ప్రియ చందన, శిక్షణ పొందుతున్న 350 మంది బాలబాలికలు, యువత, పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా పోరాట యోధుడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు నియోజకవర్గ దళిత జాతి పోరాట యోధుడు అంబేద్కర్ వారసుడు గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు యువకులకు ఆదర్శప్రాయంగా నిలిచి నందికొట్కూరు సిఎస్ఐ టౌన్ చర్చిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేవుని కృపను పొందిన నంద్యాల జిల్లా షాప్ కోఆర్డినేటర్ బ్యాంకు రవి జన్మదిన వేడుకలు ఆదివారం తన స్నేహితులు, వైసీపీ కార్యకర్తలు, షాప్ సభ్యులు అభిమానులు కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మీరు మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ దేవుని కృప దీవెనలు మీకు మీ కుటుంబానికి తోడుగా ఉండాలని స్నేహితులు, అభిమానులు ఆయనకు దీవెనలు అందించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - బనగానపల్లి : జన్మదిన రోజు సందర్భంగా ప్రియదర్శిని వృద్ధాశ్రమం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కొలిమిగుండ్ల లోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న శ్రీనివాసన్, అలాగు సుందరి దంపతుల కుమారుడు అదిదేవ్ రుద్ర జన్మదిన రోజుసందర్భంగా హెల్పింగ్ హాండ్స్ కొలిమిగుండ్ల వారి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణం లోని 30 మంది అనాథ వృద్ధులకు ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా, సేవా కార్యక్రమాలు చేయడం వల్ల మంచి సమాజానికి శ్రీకారం చుడుతుందని వారు తెలిపారు. ఈ యాంత్రిక వ్యవస్థలో దినదిన మానవతా విలువలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మానవతా విలువలో పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని వృద్ధాశ్రమం చైర్మన్ విజయలక్ష్మి, మేనేజర్ మహేంద్ర, నిర్వాకరాలు కల్పనా, ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో ఆదివారం ఘనంగా గంగ జాతర నిర్వహించారు. గ్రామంలో గ్రామ ప్రజలు, పెద్దలు, బెస్త సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున గంగమ్మకు బోనాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపారు. గంగ జాతర సందర్భంగా రాష్ట్రస్థాయి వృషభ రాజముల బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు నంద్యాల,కర్నూలు, వైయస్సార్ జిల్లాల నుంచి 6జతల వృషభాలు పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమం రూ.90వేలు, ద్వితీయం రూ.70వేలు, తృతీయం రూ.40వేలు, నాల్గవ బహుమతి రూ.30వేలు, ఐదవ బహుమతి రూ.20వేలు, ఆరవ బహుమతి రూ.10వేలు అందజేశారు. గంగ జాతర సందర్భంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆళ్లగడ్డ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు రమణయ్య, సత్యనారాయణ లు,పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

గంగ జాతరలో పాల్గొన్న నాయకులు : మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో జరిగిన గంగ జాతరకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగంగులు బ్రిజేంద్రా రెడ్డి వైకాపా నాయకుల పిలుపు మేరకు గ్రామానికి చేరుకుని ప్రత్యేక పూజలు జరిపారు.భాజపా ఆళ్లగడ్డ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూమా కిషోర్రెడ్డి గ్రామానికి చేరుకుని పూజలు జరిపారు.ఆళ్లగడ్డ టిడిపి నాయకులు భార్గవరామ్ చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

తిరుణాలను తలపించేలా విగ్రహాల ప్రతిష్ట

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలో ని అయ్యపురెడ్డి నగర్ నందు నూతనంగా నిర్మించిన లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం లో విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం జనసంద్రంగా తిరుణాలను తలపించేలా వైభవంగా జరిగింది. 5 రోజుల పూజల అనంతరం ఆదివారం ఉదయం శారదా పీఠం పీఠాధిపతులు శివయోగేంద్ర సరస్వతి ఆశీస్సులతో చైర్మన్ బళ్ళాని వెంకట సత్యనారాయణ,ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి, ఆంజనేయ స్వామి, నవగ్రహాలు, నాగరాజ స్వామి విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాలు వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, ఎంపిపి లాలం రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని గ్రామాల సర్పంచ్‌లు, మండలంలోని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, వెలుగోడు మండల పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది ప్రజలు కార్యక్రమానికి తరలి వచ్చారు.

అల్లూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం

విశాలాంధ్ర - కర్నూల్ బళ్లారి చౌరస్తా : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ పిలుపునిచ్చారు. అల్లూరి సీతా రామరాజు 99వ వర్ధంతి సందర్భంగా పీ డీ ఎస్ యూ, పీవైఎల్, పీ వో డ బ్ల్యూ, ఐఫ్టూ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం కర్నూల్ పట్టణంలో గోకారి భవన్ నందు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి విద్యార్థి సంఘం నేతలు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్, పీ డీ ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రబాబు, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, ఐ.ఎఫ్.టీ.యూ రాష్ట్ర నాయకులు రంగనాయకులు, నగర కార్యదర్శి సురేష్ నాయక్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు శిరీషా

మాట్లాడుతూ దేశ సహజ వనరుల్ని అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్లకి అప్పగిస్తున్న మోడీ ప్రభుత్వం పై అల్లూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. నూతన విద్యా విధానం,కార్మిక చట్టాల మార్పులాంటి చర్యలు లౌకిక రాజ్యాంగ విధానాలకు వ్యతిరేకంగా ఉన్నాయని, అల్లూరి స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్. యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, జిల్లా ఉపాధ్యక్షుడు రమణ,నాయకులు రాము,నరేష్, సవిత, మమత,నాగేంద్ర పాల్గొన్నారు.

మణిపూర్‌లో ఏపీ విద్యార్థులను సర్కారే రక్షించాలి

- భయం భయంగా గడుపుతున్న విద్యార్థులు
- ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చొరవ తీసుకోవాలి
- మణిపూర్ ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేకవిమానంలో విద్యార్థులను తీసుకురావాలి

– టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మణిపూర్‌లో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో అక్కడ ఎన్ఐటీలో చదువుతున్న ఏపీ విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారని, వారిని తక్షణమే రాష్ట్రానికి తీసుకురావాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో ఏర్పడిన ఘర్షణలతో అత్యవసర పరిస్థితి విధించారు. ఇప్పటికే పరస్పర దాడుల్లో 54మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. చాలా జిల్లాల్లో కర్ఫ్యూ విధించారు. హింసాత్మక ఘటనలను నియంత్రించడానికి కనిపిస్తే కాల్చివేతకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు. ఈ నేపథ్యంలో అక్కడున్న తెలుగు విద్యార్థుల పరిస్థితి ఆందోళనతో

ఉన్నారన్నారు. వివిధ యూనివర్సిటీలు, ఎన్ఐటీల్లో వందలాది మంది ఏపీకి చెందిన విద్యార్థులు ఉన్నారు. వీరి భద్రత విషయమై ఆందోళన నెలకొన్న నేపథ్యంలో వారిని తక్షణమే రాష్ట్రానికి తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులను ప్రత్యేక విమానంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం సురక్షితంగా స్వరాష్ట్రానికి తీసుకొచ్చిందని, ఏపీకి చెందిన విద్యార్థులు వేర్వేరు క్యాంపస్‌లలో బిక్కుబిక్కుమంటూ ప్రాణభయంతో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బయట కర్ఫ్యూ, కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు, ఇంటర్నెట్ సేవలకి అంతరాయం ఉన్న నేపథ్యంలో ఏపీ సర్కారు ఏర్పాటుచేసిన కాల్ సెంటర్లని విద్యార్థులు ఎలా సంప్రదించగలరని నారా లోకేష్ ప్రశ్నించారు. తక్షణమే సీఎం జగన్ మోహన్ రెడ్డి జోక్యం చేసుకుని ఉన్నతాధికారులు మణిపూర్ ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక విమానంలో మన రాష్ట్ర విద్యార్థులు అందరినీ తరలించేందుకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

అటవీ శాఖ అధికారులకు జింక అప్పగింత

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుందలో ఆదివారం శివారు ప్రాంతాల్లో ఉన్న మామిడి తోటలో జింకను కుక్కలు వెంబడించి గాయపరిచాయి. తోట యజమానులు ముల్లా జావీద్ మరో రైతు జావీద్ గమనించిజింకను కుక్కల భారి నుండి కాపాడారు. పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వైద్య చికిత్స అందించి ఎస్సై శ్రీనివాసులకు అప్పగించారు. జింకను కాపాడివైద్య చికిత్స అందించిన రైతులను ఎస్సై, పోలీస్ సిబ్బంది అభినందించారు. ఎస్సై శ్రీనివాసులు అటవీశాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించి జింకను అప్పగించారు. జింకను తీసుకు వెళ్లి అడవి పొలాల్లో వదులుతామని అన్నారు. వన్య జీవులను కాపాడే బాధ్యత అందరిపై ఉన్నదని ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు. కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ రామ్ నాయక్ కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు ,పెద్దన్న ,విజయ్ కుమార్,చంద్ర, పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా కౌన్సిల్ విస్తృత సమావేశం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ విస్తృత సమావేశం మే నెల 16వ తేదీన కర్నూల్‌లోని సిఆర్ భవన్‌లో జరుగుతుందని ఏ.పి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య,సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య హాజరవుతున్నాం న్నారు. మరో 15 రోజులలో ఖరీఫ్ పంటలు ప్రారంభం కానున్నందున ప్రభుత్వం రైతులకు వేరుశనగ, తదితర విత్తనాలు 90% సబ్సిడీ ద్వారా ఇవ్వాలన్నారు. ప్రతి రైతుకు ఐదు ఎకరాలకు అవసరమైన విత్తనాలు ఎరువులు, పంటలకు సకాలంలో రుణాలు, జాతీయ ఉపాధి పథకాన్ని వ్యవసాయంలో అనుసంధానం కౌలు రైతులకు రుణాలు, నాణ్యమైన విత్తనాలు సకాలంలో మార్కెట్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, తదితర సమస్యలపై చర్చించి పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు.

6వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసి, బిసి విధ్యార్థులు 2011 సెప్టెంబర్ నుండి 31/08/13 మధ్య జన్మించి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 01/09/2009 నుండి 31/08/2013 మధ్య జన్మించిన విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. సంబంధిత జిల్లాల్లో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో నిరవధికంగా 2021-22 ,2022 - 23 విద్యా సంవత్సరములు చదివి విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదివి ఉండాలన్నారు. 2023-24 విద్యా సంవత్సరంనకు 6వ తరగతిలో ప్రవేశానికై 11.6.2023 (ఆదివారం) న ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో తెలుగు /ఇంగ్లీషు మీడియంలో నిర్వహించబడునని తెలిపారు. అర్హులైన విద్యార్థులు 9/5/2023 నుంచి 25/5/2023 వరకు ఆన్లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.

గ్రంథాలయాల్లో పుస్తక పఠన శిక్షణ

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు నేటి నుండి పుస్తక పఠన శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాఖా గ్రంథాలయ అధికారి రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ మే 8నుండి జూన్ 11వరకు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తక పఠనంతో పాటు, కథలు, వ్యాసరచన, డ్రాయింగ్, ఆటల పోటీలు నిర్వహణ ఉంటుందన్నారు.పత్తికొండ పరిసర ప్రాంత విద్యార్థులు ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొనవచ్చునని,ఈకార్యక్రమం ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

విశాలాంధ్ర - హొళగుంద : నెర ణి కి దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి మరియు సాదిక్ వలి దర్గాలలో ఆదివారం మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వామివారికి పసుపు బండరార్చన పంచామృతాభిషేకం పూజించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే సాదిక్ వలి దర్గాలలో ప్రత్యేక ఫాదహాలు చదివించారు. మాల మల్లేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరుశ్రీనివాసులకు వైకాపా నాయకులు వీరనాగప్ప సోమప్ప మరి మల్ల మఠం మహేష్ పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. భక్తులతో దర్గా ఆలయాలు కీటకిటలాడాయి.

టీడీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కల్లూరు మండలం పర్ల గ్రామానికి చెందిన గౌరువెంకటరెడ్డి వీరాభిమాని టీడీపీ సీనియర్ కార్యకర్త అయ్యన్న మృతి చెందటంతో అతని పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టీడీపీ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గౌరువెంకటరెడ్డి మాట్లాడుతూ పర్ల గ్రామ నివాసి టీడీపీ నాయకుడు అయ్యన్న మృతి చెందడం చాలా బాధాకర విషయం అన్నారు. ఈయన లేని లోటు పార్టీకి తీరని లోటు అన్నారు.

తెలంగాణ మద్యం పట్టివేత

విశాలాంధ్ర - నందికొట్కూరు : నంద్యాల జిల్లా ఎస్పి, ఆత్మకూరు డిఎస్పి ఆదేశాల మేరకు ఆదివారం బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై ఓబులేసు తన సిబ్బందితో రైడ్ నిర్వహించడం జరిగిందన్నారు. అయితే వడ్డేమాన్ గ్రామానికి చెందిన ఆలీ, నందికొట్కూరు ఖాసిం, బ్రాహ్మణ కొట్కూరు నవీన్ రెడ్డిలు తెలంగాణకు సంబంధించిన 100 మద్యం బాటిల్లను ఒక మోటార్ సైకిల్ పై తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకొని ఆ ముగ్గురిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

ఇరు పార్టీల నాయకులను రథోత్సవ సమయంలో అనుమతించకూడదు

- సామాన్య భక్తులు ఇబ్బందులు పడుతున్న వైనం
- ఇరు పార్టీల నాయకులు పోటాపోటీగా ర్యాలీలు
- కోసిగి మండల జాతరల్లో ఇరు పార్టీల నాయకుల ఓవరాక్షన్
- నాయకులను అసహ్యించుకుంటున్న గ్రామస్తులు, భక్తులు
- గ్రామ పెద్దలు అధికారులు కలిసి నిర్ణయం తీసుకోవాలంటున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - కోసిగి : జాతరలు అంటే సామాన్య ప్రజలకు అదో పెద్ద పండుగ,పల్లె సంస్కృతి. ప్రతి సంవత్సరానికి ఒకసారి వచ్చే జాతరలో కుటుంబాలతో సహా భక్తులు వచ్చి దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లిస్తుంటా రు. పల్లె సంస్కృతికి అద్దం పట్టే ఈ జాతరలు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా సాగుతాయి. రథోత్సవాన్ని పురస్కరించుకొని యువకులు, గ్రామ పెద్దలు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయా దేవాలయాల వద్ద జరిగిన ఉత్సవాల్లో ఎంతో హుషారుగా పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోతారు. ఈ జాతరలు కాస్త కోసిగి మండలంలో

కొట్లాటలకు అడ్డాగా మారుతున్నాయి. ప్రస్తుత రాజకీయాల్లో ఇరుపార్టీ ల నాయకులు తమ ఇష్టం వచ్చినట్లు అనుచరులను వేసుకొని పార్టీ కండువాలతో, వేళ్ళను పైకి చూపుతూ వాళ్ళ పార్టీ యొక్క గుర్తులను చూపుతూ రెచ్చిపోతు జాతరలో అల్లర్లను సృష్టిస్తున్నారు. గుంపులో దాడులు చేసుకుంటున్నారు. ఒకరిపై ఒకరు టెంకాయలు, అరటి పండ్లు, రాళ్లతో విసురుకుంటూ సామాన్య భక్తులను ఇబ్బంది పెడుతున్నారు. కొవ్వుతో నిండిన హవ భావాలతో, ఒకరిపై ఒకరు ఆవేశంతో రగిలిపోతూ సామాన్య ప్రజలను భయపెడుతున్నారు. ఆనవాయితీ ప్రకారం రథోత్సవంలో ఆలయ అర్చకులతో పాటు, ఆలయ ధర్మకర్తలు మరియు అధికారులు భక్తులు మాత్రమే ఎంతో ప్రశాంతంగా భక్తితో రథోత్సవంలో పాల్గొంటారు.కోసిగి మండలంలో మాత్రం ఇందుకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మండలంలో ముఖ్యంగా రేణుక ఎల్లమాంబ, కోసిగయ్య(ఆంజనేయ స్వామి) , మార్ల బండ ఆంజనేయస్వామి ఈ మూడు రథోత్సవాలే మండలంలో పేరు పొందినవి. ఈ రథోత్సవాలకు, ఆలయానికి దొరల కుటుంబీకులే ఆలయ ధర్మకర్తలుగా కొనసాగుతున్నారు. గ్రామ ఆచారం ప్రకారం దొరల ఇంటి నుంచి పూర్ణకుంభంతో రథోత్సవం ముందు వచ్చి పూజలు అనంతరం రథోత్సవాన్ని లాగుతారు. అయితే మండలంలో మాత్రం ఇష్టానుసారంగా ఇరుపార్టీల నాయకులు కలగజేసుకుని వారి అనాగరితన ంతో మూర్ఖంగా ఏకపక్షంగా వ్యవహరించడం పై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. రాబోయే రోజుల్లో ఇరు పార్టీల నాయకు లను రథోత్సవం సమయంలో అనుమతించ కూడదని భక్తులు బహిరంగం గానే చర్చించుకుంటు,ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఏ నాయకుడైన గుడి దగ్గరికి వచ్చామ, దర్శనం చేసుకున్నామా టెంకాయ కొట్టామా అనుచరులతో వెళ్లిపోయామా అన్నట్టుగా ఉండాలే తప్పా, ఇలా మూర్ఖంగా ఆలోచించి ప్రశాంతంగా ఉన్న కోసిగి మండలంలో రథోత్సవాల ముసుగులో ఫ్యాక్షన్‌ను ఉసిగొలుపుతున్నారని భక్తులు బాధపడుతున్నారు. ఆనవాయితీ ప్రకారం దొరల కుటుంబం ముందుగా రథోత్సవం ముందు పూర్ణకుంభం సమర్పించి, పూజలు అనంతరం వారి చేతుల మీదుగా రథోత్సవాలను లాగాలని, ఏ యొక్క నాయకుడిని రథోత్సవంలో అనుమతించకూడదని మండల ప్రజల అభిప్రాయం. చూడాలి మరి దేవదాయ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, నాయకులు ఈ సమస్యను ఎంతవరకు పరిష్కరించి మండలాన్ని ప్రశాంతంగా ఉంచుతారో వేచి చూడాలి మరి...

'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గూడూరు : పట్టణంలోని జ్యోతి హైస్కూల్లో చదివిన పదవ తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మండలంలోనే టాపర్లుగా నిలిచారు. గూడూరు కు చెందిన సృజన 571 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో, కే.గాయత్రి 567 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానంలో, 558 మార్కులు సాధించి బండి సన జ్యోతి హై స్కూల్లో మూడవ స్థానంలో నిలిచింది. 20 మందికి పైగా విద్యార్థులు 500లకు పైగా మార్పులు సాధించి ఉత్తమ ఫలితాలను సాధించారు. పాఠశాల చైర్మన్ ఎల్. వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం రాధిక, కరస్పాండెంట్ జిలాని,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

జూలకల్లు ఏపీ మోడల్ స్కూల్లో విద్యార్థుల ప్రతిభ....

గూడూరు మండలం జూలకల్లు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 540 మార్కులు సాధించి షబానా మొదటి స్థానంలో, 532 మార్కులు సాధించి ఎం .అన్నపూర్ణ రెండవ స్థానంలో,503 మార్కులు సాధించి ఇందుకుమారి మూడవ స్థానంలో నిలిచారు.కళాశాల ప్రిన్సిపాల్ దిల్షాద్ ఉత్తమ మార్పులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

నిజాయితీని కాటసాని నిరూపించుకోవాలి

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎమ్మెల్యే కాటసాని రాం భూపాల్ రెడ్డి తన బినామీల ద్వారా నియోజవర్గంలో భూకబ్జాలకు పాల్పడుతున్నారని చేసిన ఆరోపణలపై తన నిజాయితీ నిరూపించుకోలేక వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి నాయకులు గౌర వెంకటరెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కోట్ల సుజాతమ్మ,గౌరి చరిత్ర రెడ్డి, బీటీ నాయుడు, బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, మల్లెల రాజశేఖర్, ఆకే పోగు ప్రభాకర్ లు విమర్శించారు. ఆదివారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారా లోకేష్ పై కాటసాని రాంభూపాల్ రెడ్డి చేసిన వ్యక్తిగత ఆరోపణలను టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. గౌరు వెంకటరెడ్డి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్నూల్ లో ఇప్పటివరకు కేయి, కోట్ల కుటుంబాలు, రాంభూపాల్ చౌదరి, ఎంఏ గఫూర్ అలాంటివారు ఎమ్మెల్యేలుగా పనిచేశారని వారు ఎవరు కూడా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాదిరిగా భూకబ్జాలు, అక్రమాలకు పాల్పడలేదన్నారు. కర్నూలు పాణ్యం నియోజకవర్గంలో కాటసాని భూకబ్జాల గురించి ఏ నలుగురిని అడిగిన కథల కథలుగా చెప్తారన్నారు. ఏనాడైనా ముఖ్యమంత్రి వద్ద ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఒక అభివృద్ధి పనినైనా సాధించాలని వారు ప్రశ్నించారు. సర్వేనెంబర్ 554లో 10 ఎకరాల 64 సెంట్ల భూమి వర్ఫ్ బోర్డ్ దని ఎమ్మార్వో తెలిపిన, ఆ భూమిలో మూడు ఎకరాలు ఇస్తాను తీసుకోండని ముస్లింలను బెదిరించిన మాట వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. నీ బావమరిది దస్తగిరి రెడ్డి ఎర్రమట్టిన అక్రమంగా తొలగించి సొమ్ము చేసుకున్న మాట వాస్తవం కాదన్నారు. ఇప్పుడు కొన్ని అక్రమాలు మాత్రమే బయటపెట్టామని, మీ అవినీతి దందాలు ఎన్ని రోజులు చెప్పినా సరిపోదు అన్నారు.కర్నూలుకు న్యాయ రాజధాని రాకుండా నారా లోకేష్ అడ్డుకుంటున్నారని కొందరు పేటీయం బ్యాచి న్యాయవాదులను ఉంచి కలుపుతున్నా రన్నారు. అసలు సుప్రీంకోర్టు ప్రోసిడింగు ఈ పేటీఎం బ్యాచ్ తో పాటు లాయర్లకు తెలుసా అని వారు ప్రశ్నించారు. అమరావతిలో హైకోర్టు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా కాటసాని రాంభూపాల్ రెడ్డి నిజాయితీ నిరూపించుకోవాలని సవాల్ చేశారు. సవాళ్లు స్వీకరించి పాతశాల రాంపాల్‌రెడ్డి తన నిజాయితీ నిరూపించుకుంటే ప్రజల హర్షిస్తారన్నారు. కార్యక్రమంలో ధర్మవరం సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు యాదవ్, నాగేంద్ర కుమార్, సోమిశెట్టి నవీన్, రవికుమార్, మహేష్ గౌడ్, హనుమంతరాయచౌదరి, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఒకే విద్యుత్ స్తంభానికి కనెక్షన్లు ఎన్నో ?

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద సంత మార్కెట్లో ఉన్న ఒకే ఒక విద్యుత్ స్తంభానికి అధికారులు ఎన్నో విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు. విద్యుత్ స్తంభం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలకు గ్రామ సచివాలయానికి అంగళ్ల దుకాణాలకు కనెక్షన్లను ఇచ్చారు. ఒకే స్తంభానికి అనేక విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం వల్ల వర్షాకాలంలో విపరీతంగా గాలి వీచితే విద్యుత్తు తీగలు తెగిపడి ప్రమాదం జరగవచ్చని ప్రజలు ఆరోపించారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అదనంగా మరో విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేస్తే విద్యుత్ కనెక్షన్‌లకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ప్రజలు కోరారు. విద్యుత్ షాక్ సర్క్యూట్ వల్ల తీగల్లో మంటలు వస్తున్నాయని వ్యాపారస్తులు ఆందోళన చెందారు. ఓకే విద్యుత్ స్తంభానికి అనేక విద్యుత్ కనెక్షన్ ఉన్న సమస్యను లైన్మెన్ మానప్పాచారి దృష్టికి తీసుకువెళ్లగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మరో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేస్తామని అన్నారు.

దైవభక్తితోనే మనిషికి విముక్తి

విశాలాంధ్ర - చిప్పగిరి : సంపద ఎంత ఉన్న దైవభక్తి కలిగి ఉన్నప్పుడే మనశ్శాంతి కలిగి ఉంటుందని బెల్డోన సొసైటీ అధ్యక్షులు దేగల హాల్ మల్లికార్జున అన్నారు. ఆదివారము హాల హర్వి మండల పరిధిలోని మల్లికార్జున పల్లి గ్రామం నందు నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో చిప్పగిరి మండలం బెల్డోన సొసైటీ అధ్యక్షులు దేగల హాల్ మల్లికార్జున పాల్గొని వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మల్లికార్జున ను శాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయాలు అభివృద్ధి చెందినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. కనుక ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉన్నప్పుడే మనశ్శాంతి కలిగి ఉంటుందన్నారు. ఆలయ అభివృద్ధి కొరకు రూ. 5 వేలు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్డోన మాజీ డైరెక్టర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

దిగజారి మాట్లాడడం టీడీపీ నైజం

- బహిరంగ చర్చకు సిద్ధం
- అక్రమాలు నిరూపిస్తే రాష్ట్రం వదిలిపెడతా
- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : నారాలోకేష్ ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాలే కాదు,రాష్ట్రం వదిలిపెడతానని,దిగజారి మాట్లాడడం టీడీపీ నైజం అని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేసిన నారాలోకేష్ ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధం అని గత శనివారం విలేకరుల సమావేశంలో సవాల్ విసరడం జరిగిందని అన్నారు. బహిరంగ చర్చకు మీరు సిద్ధం అయితే సమయం, స్థలం కోరినట్లు చెప్పారు. సవాల్‌ను స్వీకరించి బహిరంగ చర్చకు సిద్ధం కావాలి కానీ టీడీపీ నాయకులు గౌరు వెంకటరెడ్డి,గౌరు చరిత రెడ్డి,సోమిశెట్టి వెంకటేశ్వర్లు మరల విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పాత పాట పాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముజఫర్ నగర్ వక్ఫ్ బోర్డులో అప్పటి టీడీపీ నాయకులు ధనారెడ్డి రియల్ ఎస్టేట్ చేసినట్లు ఆధారాలు బహిర్గతం చేశారు. అంతేకాకుండా టీడీపీ ప్రభుత్వంలోనే వనం మనం కార్యక్రమంలో ఆ వక్ఫ్ బోర్డు భూమిని ఎన్ని ఎకరాలు చూపించారో తెలుసుకోవాలని హితవు

పలికారు. ఇప్పటికైనా తాను ఎక్కడైనా అక్రమాలకు పాల్పడినట్లు నిరూపించాలని ఇందుకు సంసిద్ధం కావాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి,మైనారిటీ నాయకులు ఇలియాజ్,హుసేనాపురం నాయకులు వెంగళ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ మీడివేముల ప్రభాకర్ రెడ్డి, ఓర్వకల్ జెడ్ పిటిసి రంఘనాథ్ గౌడ్, కార్పొరేటర్ శ్వేతా రెడ్డి మాట్లాడుతూ నారాలోకేష్ పాదయాత్రలో నోరు అదుపులో ఉంచుకోవాలని,లేనిపక్షంలో తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు.నాయకుడిగా అర్హత లేని మల్లెల రాజశేఖర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదన్నారు.ఆయన చేసిన అక్రమాలు,దారుణాలు పాణ్యం ప్రజలకు తెలుసని వారు హెచ్చరించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి కొళాయి ఏర్పాటు

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద పంచాయతీలోని స్థానిక సినిమా లైన్ లో ప్రజలకు మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నందున పంచాయతీ సర్పంచ్ చలువా ది రంగమ్మ ఉపసర్పంచ్ మీనాక్షమ్మ వార్డ్మెంబర్ మంగమ్మ గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మంచినీటి కొళాయిను ఏర్పాటు చేశారు. వేసవి ఎండలు ఉండడంవల్ల మంచినీటి సరఫర సక్రమంగా కాకపోవడంతో మంచినీటి బోరుకు విద్యుత్ మోటార్ అమర్చి పైప్లైన్ వేసి ప్రజలకు కొత్తకొళాయి ద్వారా మంచినీటి సరఫరా చేపట్టామని గ్రామ కార్యదర్శి రాజ శేఖర్ గౌడ్ తెలిపారు. సచివాలయం వద్ద మంచినీటి ట్యాంక్ ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీరు సరఫరా చేయడానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. వేసవికాలంలో మంచినీరు సరఫరా చేసినందుకుప్రజలు పంచాయితీ పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

వివాహ వేడుకల్లో రబ్బాని బ్రదర్స్

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని 25వ వార్డు కు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ మాసం భాష కుమారుడు షేక్ ఇమ్రాన్ భాష నికా వేడుకలకు ఆదివారం రబ్బాని బ్రదర్స్ అయినా నందికొట్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ లు వారి ఆహ్వానం మేరకు కర్నూల్ పట్టణంలోని ఎం ఎం ఐ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఇమ్రాన్ భాష షాదీ నిక వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమంలో నందికొట్కూరు పట్టణ మైనార్టీ వైఎస్ఆర్ సీపీ నాయకులు జమీల్ భాష, ముజీబ్, పటాన్ రసూల్ ఖాన్, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కో కన్వీనర్ పసుల శ్రీనివాసులు నాయుడు, పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

విశాలాంధ్ర - నంద్యాల జిల్లా : నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలో గల గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఎస్ఎస్సి 2023 విజేతలకు అభినందన సత్కారం నిర్వహించినట్లు డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి దస్తగిరి రెడ్డి, స్టేట్ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ జి రవికృష్ణలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎస్ఎస్సి 2023 ఫలితాలలో 592, 591, 589,589 587, 586 585 584 583, 582,581 ఇలా 570 పైగా 33 మంది విద్యార్థులు సాధించారు. 500 మార్కులకు పైగా 131 మంది విద్యార్థులు సాధించారు. విజేతలకు అతిథులు పుష్పగుచ్ఛాన్ని అందించి జ్ఞాపికలతో విజయాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గురురాజా పాఠశాల యాజమాన్యం గత 22 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం తమ ఫలితాలను అధిగమిస్తూ స్టేట్ లెవెల్ లో 592 మార్కులతో సత్తా చాటారని, విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యా విధానాలతో, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారనడానికి ఫలితాలే వారి ఫలితాలే దీనిని నిదర్శనమన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అధిక శాతం ఉత్తీర్ణులైన విద్యార్థులు

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏప్రిల్‌లో జరిగిన పదో తరగతి ఉర్దూ మీడియం పబ్లిక్ పరీక్షల్లో 16 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని హెడ్మాస్టర్ ఎస్ మల్లికార్జున గౌడ ఆదివారం తెలిపారు. ఇందులో 6మంది విద్యార్థులు ప్రథమ స్థానం లో కాగా ద్వితీయ స్థానంలో నలుగురు విద్యార్థులు పాసయ్యారని అన్నారు. తృతీయ స్థానంలో నాలుగు విద్యార్థులు పాసయ్యారని కేవలం ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఫెయిల్ అయ్యారని అన్నారు. ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాసయ్యారు.